


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 17-11-2025 | పేజీలు: 16


# కేజీబీవీ విద్యార్థులతో గడిపిన పోలీస్ అక్కటీమ్

✦ భద్రత నుంచి భవిష్యత్తువరకు తోడుగా

✦ సైబర్ అవగాహన నుండి యోగ వరకు విద్యార్థులకు ప్రత్యేక అవగాహన

✦ విద్యార్థుల సమస్యలు దగ్గరుండి తెలుసుకున్న పోలీస్ అక్కలు

**నిర్మల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)**

నిర్మల్ జిల్లాలో ఎస్పీ డా. జి. జానకి షర్మిల తన వినూత్న ఆలోచనల మేరకు రూపొందిన పోలీస్ అక్క కార్యక్రమంలో భాగంగా రాత్రి అన్ని పోలీస్ అక్క టీమ్‌లు తమ తమ స్టేషన్ పరిధిలోని కేజీబీవీ పాఠశాల పిల్లలతో కలిసి ఒక రోజంతా స్కూల్ లోనే గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసులు పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేసి, రాత్రి అక్కడే బస చేశారు. పిల్లలతో మమేకమై స్నేహపూర్వకంగా సమయం గడిపారు. మహిళల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై గురించి చెప్పడం జరిగింది. చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా మోటివేషన్ అందించారు. వారి సమస్యలు, భవిష్యత్తు ఆశయాల గురించి క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారువారితో కలిసి చిరునవ్వులు పంచుతూ, మానవత్వాన్ని చాటారు. ఉదయమే యోగ మరియు ఫిజికల్ ఎక్సర్సైజ్ లు నేర్పించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ విద్యార్థుల హృదయాల్లో భద్రతా భావనను బలపరిచే లక్ష్యంతో పోలీస్ అక్క కార్యక్రమాన్ని ప్రారంభించాము. చిన్నారులతో నేరుగా సమయం గడిపే ఈ కార్యాచరణ ద్వారా, వారు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి తెలుసుకునే అవకాశం కలుగుతోంది. దీని ఫలితంగా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, అలాగే వారిలో ఉండే భయభ్రాంతులు, అభద్రతా భావం క్రమంగా తొలగిపోతుంది అని పేర్కొన్నారు.



# వాంకిడి తహసీల్దార్ కార్యాలయం ఎదుట భూ బాధితుల గోడు వర్ణనాతీతం


- ఐదు లక్షల రూపాయలతో అక్రమపట్టా చేశారని బాధితుల ఆరోపణ
- కొలిక్కిరాని...ఖమనా అక్రమ పట్టా భూ కబ్జా కథనం
- బాధితులు కార్యాలయానికి వస్తే పోలీసులు ఎందుకు కార్యాలయం ఆవరణలో
- అస్సలు ఎవరి ఎమ్మార్వో కవిత...? రియాజ్ ఆలీ తర్వాత...
- ఎమ్మార్వోగా వాంకిడి తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో అర్థం కానిశైలీ
- సామాన్యులకు, మీడియాకు కనీసం కుర్చీ సైతం సదుపాయం ఉండదేందుకు
- న్యాయం చేయకపోతే! కార్యాలయంలోనే మందుతాగి చనిపోతాం

6 లో

# మిషన్ భగీరథ నీళ్లు సరఫరా లేక ఇబ్బందులు పడుతున్న తాటి నగర్ గ్రామస్తులు.

చింతలమానేపల్లి:నవంబర్ 16,(ప్రజాజ్యోతి):

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకౌటాల మండలంలోని తాటి నగర్ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు గత నాలుగు రోజులనుండి సరఫరాలేక తాటి నగర్ గ్రామస్తులు ఇబ్బందిపడుతున్నారు, అధికారులకు, మిషన్ భగీరథ సిబ్బందికి, స్థానిక నాయకులకు చెప్పినపట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథనీళ్లు సరఫరా చేసి గ్రామస్తులకు నీళ్ల ఇబ్బందులు లేకుండా నీళ్లు సరఫరా చేయాలని గ్రామస్తులువేడుకొంటున్నారు..



# ఉదయపు నడకలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ నవంబర్ 16( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఉదయపు నడకలో ప్రజా సమస్యల్ని తెలుసుకుంటూ ఆదివారం ఐదో వార్డులో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పర్యటించారు పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లతో పాటు సిసి రోడ్లు డ్రైనేజీ పరిస్థితులను సమీక్షించారు ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రజలు పలు సమస్యల్ని ఎమ్మెల్యే కు వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వాడల పరిస్థితులను పూర్తిగా అవగతం చేసుకున్నానని తప్పకుండా ప్రతి వాడలో గల సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ముందుంటానని అన్నారు ఆయన వెంట ఆయన వెంటవెంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజుర సత్యం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ పరిమి లత సురేష్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ జన్నారపు శంకర్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాజా, తుమ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఢిఫెన్సివ్ డ్రైవింగ్ పై అవగాహన

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించాలి**




**నిర్మల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంచేందుకు నిర్మల్ జిల్లా పోలీసులు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల సూచనల మేరకు ఈరోజు డిఫెన్సివ్ డ్రైవింగ్ పై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్లపై ప్రయాణిస్తున్న వాహన దారులకు, ప్రజలకు నిర్మల్ పోలీసులు తెలియజేస్తూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు పాటిస్తూ, ఇతర వాహనదారుల నిర్లక్ష్యం వల్ల సంభవించే ప్రమాదాల నుండి మనలను మనం ఎలా కాపాడుకోవాలనే జాగ్రత్తల గురించి చాలా స్పష్టంగా తెలియ జేశారు. తప్పు దారిలో వచ్చే డ్రైవింగ్ వాహనాలను ముందుగానే గుర్తించాలని,మొబైల్ ఉపయోగించే డ్రైవర్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా రోడ్డు పక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరిచినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అంతే కాకుండా సిగ్నల్ జంప్ చేసే వాహనాలను గమనించి తగు జాగ్రత్తలు పాటించాలని, ఎవరైనా వాహన దారులు అకస్మిక బ్రేకులు వేసినప్పుడు వారికి దూరంగా ఉండేందుకు అవసరమైన దూరం పాటించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎస్. హెచ్. ఓ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 50 సంవత్సరాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**ఖానాపూర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 50 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది 1974,75 సంవత్సరపు బ్యాచ్ ఎస్ఎస్ సి విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాల భవనంలో పాత జ్ఞాపకాలను నెమరేసుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు ఎక్కడెక్కడో స్థిరపడి పెండ్లిలు చేసుకొని ఉద్యోగాలు చేసి పదవి విరమణ పొంది పిల్లల పెళ్లిళ్లతో పాటు తాతలు నానమ్మలు అమ్మమ్మలైనా తమకు విద్యాబోధించిన గురువులు కనబడటంతో ఆనంద భాష్పాలను రాల్చారు గురువులు పిసదయ్య ఆర్ విఠల్ దేవన్న నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కార్యాల వెంకటేశ్వర్లు చిలుకూరి విజేందర్ ఎల్ రాజన్న ఏనుగు అశోక్ రెడ్డి సాబిక్ చైతన్య చంద్రశేఖర్ అంకం నరహరి విద్యాసాగర్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు





# ఆలయ పునః ప్రతిష్ఠాపన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నిర్మల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ దేవాలయం, మరియు పెద్ద పోచమ్మ దేవాలయాల పునః ప్రతిష్టాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రారంభోత్సవానికి శంకుస్థాపన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తక్కల రమణ రెడ్డి, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు నర్సారెడ్డి, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు, విడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

**సారు గమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**ఖానాపూర్ నవంబర్ 16( ప్రజా జ్యోతి ):** తరతరాల నుంచి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను నేటితరం తుచా తప్పక ఇంకా గ్రామాల్లో ఒక్కరూ కొనసాగించడం అభినందనీయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. తాతలు తండ్రుల నుంచి వస్తున్న ఆచారాలను సాంప్రదాయాలను మనం కొనసాగిస్తే భవిష్యత్తు తరాలు కూడా కొనసాగిస్తారని అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఖానాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతన సార్గమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గత శనివారం,ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన గ్రామ పండుగ అయిన సార గమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ పాల్గొని దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవత అయిన సార్గమ్మ ఆశీస్సులు పట్టణ ప్రజలందరిపై ఉండి సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలనీ ఆ దేవతను కోరుకున్నట్లు ఎమ్మెల్యేబొజ్జు తెలిపారు.



# తొలగనున్న తరోడ బ్రిడ్జి వద్ద రాకపోకల ఇబ్బందులు

**12 కోట్లతో నిర్మించే వంతెన ని ర్మాణానికి ఎంపీ ఎమ్మెల్యేల భూమిపూజ**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాతో పాటు ప క్కనే ఉన్న మహారాష్ట్ర ప్రజలు గత కొన్నిల్లుగా తరోడ వంతెన వద్ద పడుతున్న రాకపోకల ఇ బ్బందులు ఎట్టకేలకు తొలగ నున్నాయి. ఎన్నో ఏళ్లుగా ప్రజ లు ఎదురుచూస్తున్న నూతన బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభు త్వం శ్రీకారం చుట్టింది. ఈ మే రకు ఎంపీ గోడం నగేష్ తో కలి సి ఎమ్మెల్యే పాయల్ శంకర్ 12 కోట్లతో నిర్మించే తరోడ బ్రి డ్జి నిర్మాణానికి ఆదివారం భూ మి పూజ చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ తరోడా పాత వంతెన బీటలు వారి కూల్చివేయాగ, అదే స్థానంలో పూర్తి కేంద్ర ప్రభుత్వం నిధులు 12 కోట్లతో నూతన వంతెన ని ర్మాణానికి భూమి పూజ చేయ డం జరిగిందన్నారు. గత ప్రభు త్వ నిర్లక్ష్యం కారణంగా ఇన్ని సంవత్సరాలు ప్రజలు ఇబ్బం దులు పడ్డారని గుర్తు చేశారు. ఇటీవల జిల్లాలో కురిసిన అకా ల భారీ వర్షాల కారణంగా వం తెన నిర్మాణ పనులు ఆలస్యం గా మొదలు పెట్టాల్సి వచ్చింద ని. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు భ



విష్యత్తులో ఈ జాతీయ రహ దారిని ఫోర్ లైన్ రహదారిగా మార్చేందుకు కృషి చేయను న్నట్లు తెలిపారు. ఈ నూతన వంతెన నిర్మాణ పనులు రాను న్న మే మాసంలోగా పూర్తి చేసే లా చర్యలు చేపట్టాలని అధికా రులకు సూచించారు. కార్యక్ర మంలో పలువురు బిజెపి నా యకులు. గజానంద్, కరుణా కర్ రెడ్డి, విజయ్, అశోక్ రెడ్డి, సన్నీ, రాజు,అధికారులు పాల్గొ న్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో అంత మొందించాలి

**ఢిల్లీ బాంబు పేలుడు ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాజీ నామా చేయాలి**

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం**

**ఏ ఐ వై ఎఫ్ జిల్లా సమితి**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16, (ప్రజా జ్యోతి):** ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు లో 13 మంది అమాయకులు మరణించడం బాధాకరమని, ఈ ఘటనకు పాల్పడిన ఉగ్ర వాదులను అరెస్ట్ చేసి చట్ట ప్ర కారం శిక్షించాలని, ఈ ఘటన కు నైతిక బాధ్యత వహిస్తూ కేం ద్ర హెూంమంత్రి అమిత్ షా తక్ష ణమే రాజీనామా చేయాలని అఖిల భారత యువజన స మాఖ్య (ఏఐవైఎఫ్) నాయకు లు డిమాండ్ చేశారు. ఈ మేర కు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం కృష్ణవేణి డిగ్రీ కళా శాలలో ఏర్పాటు చేసి ఏక గ్రీ వంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఏ ఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ మా ట్లాడుతూ ఢిల్లీలో శాంతి భద్ర తలు కేంద్ర హెూం మంత్రిత్వ శా ఖ నియంత్రణలో ఉన్నాయని ప్రగల్భాలు పలికిన అమిత్ షా, ఇంతటి ఘోరం జరుగుతు న్నా ఇంటెలిజెన్స్, రా, నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ నిఘా వి భాగాలు నిద్రావస్థలో ఉండటం మోడీ ద్వంద్వ పాలనకు నిద ర్శనమన్నారు. అమిత్ షా మ న దేశంలో భద్రత కల్పించడం లో తన పాత్రను మరచిపోయి,




ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉ న్నారని ధ్వజమెత్తారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా చాలా చురుగ్గా ఉన్నారని, ప్రచారం ముగిసిన తర్వాత కూ డా బీహార్‌లో ఉండటం చూస్తే , ఇది రాజకీయ కోణంలో బీజేపీ నీచ శవ రాజకీయాలకు తెర లేపిందనే అనుమానాలు వ్యక్త మవుతున్నాయన్నారు. పెహల్‌గామ్ దాడి తర్వాత కూడా ఈ ప్రభుత్వం ఇంతకు ముందు చే సిన తప్పు నుంచి గుణ పాఠా లు నేర్చు కోలేదన్నారు. ఇంటె లిజెన్స్ వైఫల్యాన్ని ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ ఉగ్ర దాడిలో మరణించిన వారి కి కోటి రూపాయలు, గాయప డిన వారికి 25 లక్షలు నష్ట పరి హారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వైఎఫ్ జిల్లా నాయకులు, అ రుణ్ కుమార్, నగేష్, లఖన్, మారుతి, హరీష్, రాజు, విలా స్, బబ్లూ, సాయి, సచిన్, నా గ్నాథ్ , హరీష్, శంకర్ తదిత రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన మాజీ ఎంపీ, సోయం బాపూరావు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, కేస్లాపూర్ ఆలయ అ భివృద్ధి, వచ్చే గ్రామ స్థాయి ఎ న్నికలపై చర్చ**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16, (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని ఆది వారం ఆయన నివాసంలో మా జీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా స మితి రాష్ట్ర అధ్యక్షులుసోయం బాపూరావు కలిశారు. ఈ సం దర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని, అలాగే ఇంద్రవెల్లి మండలం కే స్లాపూర్ లో ఉన్న నాగోబా ఆ లయ అభివృద్ధి పై చర్చించా రు. వచ్చే గ్రామ స్థాయి ఎన్నిక ల్లో కాంగ్రెస్ గెలుపు కోసం ర చించాల్సిన వ్యూహాలపై మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తో కలిసి వేం నరేందర్ రెడ్డితో చర్చించా రు. అనంతరం జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగ రావేయడంతో వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసుల అవగాహన

**ఖానాపూర్ నవంబర్ 16( ప్రజా జ్యోతి ):** రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలంటూ ఖానాపూర్ పోలీసులు పట్టణంలో అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రాహుల్ గైక్వాడ్ మహిళా ఎస్సై దూట జ్యోతిమని లు ప్రజలకు పలు సూచనలు చేశారు సైకిల్ మోటార్లతో పాటు ఇతరత్రా కార్ హెవీ వెహికల్ నడిపేటప్పుడు రోడ్డుపైన రైట్, లెఫ్ట సూచనలతో అధిక వేగాన్ని నివారిస్తూ వాహనదారులతోపాటు ఎదుటి వ్యక్తులకు ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా ముసలుకోవాలని పోలీసులు ఆదేశించారు చట్టపరంగా డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా మైనార్టీ తీరని వ్యక్తులు వాహనం నడిపినట్లయితే చట్టరిత్య చర్యలు తీసుకోబడుతుందని ఎస్సైలు రాహుల్ గైక్వాడ్ జ్యోతిమణిలు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు వాహనదారులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



**కడెం, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలిచారు. క్లాస్ మేట్స్. కడెం మండలం లోని లింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 20 10-11 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు, బాధిత కుటుంబాల కు ఆర్థిక సాయం అందజేశా రు. బావాపూర్ గ్రామానికి చెందిన మిత్రురాలు మమత భర్త చనిపోవడంతో ఆ మిత్రురాలి కుటుంబానికి రూ. 15, 000 వేలు, అలాగే బ్రేయిన్ ట్యూ మర్ తో బాధపడుతున్న మం డలంలోని లింగాపూర్ గ్రామా నికి చెందిన చిన్నారి చిన్మయి కి ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఇందులో 2010-11 పదో తరగతి బ్యాచ్ మిత్రులు ఉన్నారు.

# గూడెంలో భక్తుల సందడి

**-భారీగా తరలి వచ్చిన భక్తుల -వ్రతాలు ఆచరించిన 530మంది దంపతులు**



**దండేవల్లి, నవంబర్ 16(ప్రజాజ్యోతి):** తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. ఆదివారం హాలిడే కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో మార్మోగింది.ముందుగా పక్కనే ఉన్న గోదావరి నదిలో స్నానం ఆచరించి గుట్టకు వచ్చి మొక్కును చెల్లించుకున్నారు. సుమారు 530 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతన్ని ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీప దానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.



# జంటలు కలిపేందుకే వేదికలు

**హట్టహాసంగా నిర్మల్ జిల్లా చాత్తాద శ్రీవైష్ణవ వధూవరుల పరిచయ వేదిక**

**ఖానాపూర్ నవంబర్ 16( ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్లో ఆదివారం అట్టహాసంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఖానాపూర్ చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ డివిజన్ తో పాటు ముధోల్ నిర్మల్ నియోజకవర్గంలోని సంఘాలే కాకుండా ఉమ్మడి నిజామాబాద్ ఉమ్మడి కరీంనగర్ మహారాష్ట్ర ప్రాంతాల శ్రీ వైష్ణవ కుటుంబాలు అందుకే సుమారు 80 మంది వధూవరులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు వకలాభరణం మధుసూదన్ డివిజన్ అధ్యక్షులు దాస్యం కృష్ణస్వామి పరిచయ వేదిక కన్వీనర్ వకులాభరణం కృష్ణమూర్తి డివిజన్ కార్యదర్శి అనంతశయన మనోహర్ స్వామి అకుంఠిత దీక్షతో కార్యక్రమాన్ని దిగ్విజయం కావించారు మారుమూల పేద చాత్తాదులతో పాటు విదేశాల్లో స్థిరపడ్డ కుటుంబాలు ఆన్లైన్లో ఇతర రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర లా బంధువులు సైతం వివాహ పరిచయ వేదికలో వాల్లా బంధు వర్గాలు పాల్గొని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఆనందదాయకమని అనంత శయన మనోహర్ అన్నారు కేవలం చాత్తాద శ్రీ వైష్ణవ బీసీ డీ 28( సాతాని) గ్రూపుకు సంబంధించిన వ్యక్తులను ఈ పరిచయ వేదికల్లో తీసుకున్నామని స్పష్టం చేశారు ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ లో నమోదైన వధూవరుల వివరాలు నిర్మల్ జిల్లా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘంలో ఇమిడి ఉంటుందని ఎలాంటి సందేహాలు సలహాలతో పాటు సంబంధాలు కలుపుకునే కుటుంబ సభ్యులు సంప్రదించి వివరాలు కనుక్కోవాలని జిల్లా అధ్యక్షులు వకుళాపురం మధుసూదన్ వివాహ పరిచయ వేదిక కన్వీనర్ కృష్ణమూర్తి దాస్యం కృష్ణస్వామి అనంతశయన మనోహర్లు అన్నారు ఈ కార్యక్రమంలో పెరంబదూరి శ్రీకాంత్ తెలంగాణ అర్చక సంఘ రాష్ట్ర అధ్యక్షులు, జక్కాపురం నారాయణస్వామి రాష్ట్ర అర్చక సంఘ ధూప దీప నైవేద్య సమన్వయకర్త ఖానాపూర్ డివిజన్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు బండపాటి మనోహర్ స్వామి మంత్ర రాజ్యం దేవేందర్ తో పాటు నిర్మల్ జిల్లా డివిజన్ చాత్తాద శ్రీ వైష్ణవ కార్యవర్గ సభ్యులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారుచాత్తాద శ్రీవైష్ణ బంధువు పేద బడుగు వర్గాలకు అన్నదానం కరోనా లో అత్యంత సేవలందించిన చేసిన నవయుగ మూర్తి స్వామిని ఘనంగా సన్మానించారు అలాగే పలు జిల్లాల నుంచి వచ్చిన చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ అధ్యక్ష కార్యదర్శులతో పాటు పాల్గొని పలు సేవలందించిన బంధువులను సన్మానించారు



# నియోజకవర్గం లో రోడ్ల అభి వృద్ధి కి కేంద్ర నిధులు ఇవ్వండి

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసిన ఎమ్మెల్యే పటేల్**

**కేంద్ర మంత్రి తో ప్రత్యేక భేటీ అయినా ఈటెల రాజేందర్, మహేశ్వర్ రెడ్డి, రామారావ్ పటేల్**











**భైంసా, నవంబర్ 16, (ప్రజా జ్యోతి):** ముధోల్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి కేంద్ర ప్రభు త్వ నిధులు ఇవ్వాలని కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహ దారుల మంత్రి నితిన్ గడ్కరికి ముధోల్ ఎమ్మెల్యే పవర్ రా మారావ్ పటేల్ వినతి పత్రాన్ని అందించారు. ఆదివారం ఆయ న బి.జె ఎల్పీ నేత ఏలేటి మ హేశ్వర్ రెడ్డి, మల్కాజిగిరి పా ర్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో కలిసి మహారా ష్ట్ర లోని నాగ్ పూర్ లో కేంద్ర మంత్రి గడ్కరి తో బేటి అయ్యా రు. బాసర నుండి మాహూర్ జాతీయ రహదారి అనుసంధా నానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వ డంతో, రహదారి నిర్మాణ అం శంపై మంత్రితో ఎమ్మెల్యే పటే ల్ చర్చించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద మొ త్తంలో రోడ్ల నిర్మాణానికి నిధు లు అవసరమని, ఆయన మం త్రికి వినతి పత్రాన్ని అందించా రు. అదేవిధంగా నియోజక వర్గంలో పలు సమస్యలపై చ ర్చ జరిగింది. రహదారులకు నిధులు మంజూరు విషయం లో కేంద్ర మంత్రి సానుకూలం గా స్పందించడం జరిగిందని, ఎమ్మెల్యే పటేల్ తెలియజేశా రు.

# నేటి నుండి పత్తి కొనుగోలు మ ళ్లీ నిలిపివేత ఆందోళనలో రైతులు



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16, (ప్రజా జ్యోతి):** అరుగాలం శ్రమించి, కష్టపడి పండించిన రైతుకు కష్ట కాలం తప్పడం లేదు. అతివృష్టి అ నా వృష్టి వల్ల అనేక ఇబ్బందు లు ఎదుర్కొంటున్న రైతులకు మార్కెట్లో కూడా తిప్పలు త ప్పడం లేదు. కష్టపడి పండిం చిన పంటకు గిట్టుబాటు ధర లేక ఒకవైపు ఆందోళన చెందు తున్న రైతులు మరోవైపు విక్ర యించడానికి తగిన సౌకర్యా లు లేక ఆందోళన చెందుతు న్నారు. బయట మార్కెట్లో వ్యా పారస్తులు విచ్చలవిడిగా దోచు కుంటున్న దృష్ట్యా ప్రభుత్వమే నేరుగా ఉత్పత్తులు కొనుగోలు చేయడం కోసం ప్రభుత్వ రంగ సంస్థలను రంగంలోకి దించిం ది. దీంతో ఎంతో కొంత గిట్టుబా టు లభిస్తుందని భావించి రైతు లు ధైర్యంతో దక్కిన పంటను విక్రయించుకోవడానికి మార్కె ట్ కు తీసుకురాగా ప్రభుత్వ సంస్థలు సైతం చేతు లెత్తేస్తు న్నాయి. దీంతో రైతులు ఆందో ళన చెందుతున్నారు. ముఖ్యం గా ఈ ఖరీఫ్ కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పత్తిని ఎ క్కువగా సాగు చేస్తున్నారు. ప త్తి కొనుగోలు చేయడం కోసం ప్రభుత్వం సీసీఐ ని రంగంలోకి దించింది. సిసిఐ అనేక కొర్రీలు పెట్టడం వల్ల ఒక దిక్కు రైతు లు ఆందోళనకు గురవుతూనే ఒడిదడుగులు ఎదుర్కొంటునే మార్కెట్ కు పత్తిని తీసుకొస్తు న్నారు. అయినప్పటికీ సిసిఐ అనేక కొర్రీలు పెట్టి పత్తిని అతి తక్కువ ధరకు కొనుగోలు చే స్తోంది. తేమశాతం ఎక్కువగా ఉందంటూ తక్కువ ధర పలు కుతూ పత్తిని కొనుగోలు చేస్తుం ది. అయినప్పటికీ చేతిలో చిల్లి గవ్వలేక అప్పుల పాలై వచ్చిన ధరకు విక్రయించుకుంటున్న రై తులకు సీసీఐ మరో దెబ్బ తగి లింది. ప్రభుత్వం విధించిన ని బంధనలను వ్యతిరేకిస్తూ నేటి నుండి సీసీఐ తో పాటు ఇతర ప్రైవేటు యజమానులు పత్తి కొనుగోలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా సీసీఐ కొనుగోలు, ప్రైవేటు కొ నుగోలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్టుగా తెలంగాణ రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల అసోసియేష న్ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అసోసియేషన్ వారు కొను గో లు నిలిపి వేస్తున్నట్లు ప్రకటిం చారు. రైతులందరూ ఈ విష యాన్ని గమనించి సోమవారం నుంచి అనగా 17 నుండి రైతు లు అదిలాబాద్ మార్కెట్ యా ర్డుకు గాని జిల్లాలోని ఇతర ప త్తి నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లు ల కు గాని సమస్య పరిష్కారమ య్యేంతవరకు పత్తిని తీసుకు రావద్దని తెలియజేశారు. సీసీ ఐ కి పత్తిని అమ్ముకునే రైతు లు తమ యొక్క స్లాట్ బుకింగ్ అయినా కూడా పత్తి తీసుకు రావద్దని తెలిపారు. కొనుగోళ్ల విషయంలో తదుపరి ఆదేశా లు వచ్చేవరకు రైతులు పత్తిని అమ్మకానికి తీసుకురావద్దని, ఇబ్బందులకు గురి కావద్దని ప్రకటించారు. దీంతో రైతులు ఒక్క సారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. తీవ్ర ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారు. ఇంత కాలం పెట్టుబడికి అప్పులు చే సి సాగు చేసిన పత్తి మార్కెట్లో కొనుగోలు నిలిపివేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు షావుకారులు, బ్యాం కులు తీసుకున్న అప్పును చె ల్లించాలని ఇంటి చుట్టూ తిరు గుతున్న తరుణంలో మార్కెట్లో ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవే టు సంస్థలు పత్తి కొనుగోలు ని లిపివేయడం పట్ల మరింత ఇ బ్బందులు ఎదుర్కొంటున్నా రు. తెచ్చిన అప్పులు తీర్చేది ఎలా అంటూ ఆందోళన చెం దుతున్నారు. ఇంత కాలం అతి వృష్టి, అనావృష్టి వల్ల ఈసారి పత్తి దిగుబడి అతి తక్కువగా వచ్చింది. అంతోకొంత వచ్చిన పంటను విక్ర యించుకుందా మంటే సీసీఐ ఒకవైపు కొర్రీలు పెడుతూనే మరోవైపు పత్తి కొ నుగోలను అమ్మకాలను నిలిపి వేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. ప్రస్తుతం సీసీ ఐ ఇతను జిన్నింగ్ యజమా నులు పత్తిని కొనుగోలు నిలిపి వేయడం పట్ల ప్రభుత్వం ప్ర త్యామ్నాయ ఏర్పాట్లు చేసి రై తులను ఆదుకోవాలని కోరు తున్నారు.

# ఖమ్మం బహిరంగ సభ విజయవంతం చేయాలాని పిలుపు

**జోడేఘాట్‌లో సిపిఐ బస్‌యాత్ర ప్రారంభం**



**ఆసిఫాబాద్ నవంబర్ 15 ప్రజా జ్యోతి:** సిపిఐ ఆవిర్భావానికి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జోడేఘాట్ నుంచి ఖమ్మం వరకు బస్‌యాత్రను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్, డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ పాల్గొన్నారు. కుమురం భీమ్ జిల్లా నుంచి సిపిఐ సీనియర్ నాయకులు బద్రి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి సాయి కుమార్, సహాయ కార్యదర్శి చిరంజీవి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టుపల్లి సుధాకర్, నాయకులు అజయ్, మహేష్, రాకేష్, అలాగే ఆర్టీసీ కార్మికులు, సివిల్ సప్లై హమాలి కార్మికులు, మెడికల్ కాంట్రాక్ట్%-%ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. అదేవిధంగా సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు తదితరులు పాల్గొన్నారు.

# రామనామం భజగోవిందం నామంతో మనిషి జన్మ సార్థకమ వుతుంది

**శ్రీ గోపాలకృష్ణ మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16, (ప్రజా జ్యోతి):** కలియుగంలో ప్రతి మనిషి త న నిజ జీవిత కాలంలో ప్రతి ఒ క్కరూ రామనామం భజగోవిం ద నామాలు స్మరించడంతోనే మనిషి జన్మకు సార్థకత లభి స్తుందని ఆదిలాబాద్ గోపాల కృష్ణ మఠాధిపతి శ్రీ యోగా నంద సరస్వతి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండ ల కేంద్రానికి చెందిన గురుదాస్ మిట్టపల్లి శంకరయ్య పద్మశాలి ఆదిశంకరాచార్యులు సంస్కృ తంలో రచించిన భజగోవిందం భక్తి కావ్యమును సరళమైన అ ర్థమయ్యే రీతిలో తెలుగులో అనువదించాలని సంకల్పించి గురు కృపతో 2025 సంవత్సరంలో తెలుగులో అనువదిం చారు. గురుదాస్ మిట్టపల్లి శంకరయ్య విరాజిత భజగో విందం (మోహ మాధర్గ) భజ గోవిందం సంస్కృత మూలం తెలుగు అనువాదకులు శ్రీ గురుదాస్ మిట్టపల్లి శంకరయ్య రచించిన భజగోవిందం గ్రంథం ఆవిష్కరణ మహోత్సవ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హా జరైన శ్రీ గోపాలకృష్ణ మఠాధి పతి యోగానంద సరస్వతి శ్రీ కృష్ణ సుందర స్వామీజీ చేతుల మీదుగా ఆదివారం సాయం త్రం జిల్లా కేంద్రంలోని శ్రీ గోపాల కృష్ణ మఠం ఆవరణంలో గురు దాస్ మిట్టపల్లి శంకరయ్య సం స్కృతం నుంచి తెలుగులో అ నువదించిన భజగోవిందం సం స్కృతం నుంచి తెలుగులో అ నువదించిన పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా శ్రీ గోపాల కృష్ణ మఠాధిపతి యోగా నం ద సరస్వతి మాట్లాడుతూ ఈ కలియుగంలో శ్రీ శ్రీరామ జయ రామ జయజయ రామ జయ గోవింద హరే భజ గోవింద హరే గోవింద హరే గోవిందా హరి గో విందా గోవిందా వెంకటరమణ గోవిందా అనే నామంతోనే మ నిషి జన్మకు సార్థకత లభిస్తుం దని అన్నారు. గురుదాస్ మిట్ట పల్లి శంకరయ్య సంస్కృతం నుంచి తెలుగులో అనువాదం చేసి భజగోవిందం కావ్యాన్ని గ త కొన్ని సంవత్సరాల నుంచి కష్టపడి ఈ భజగోవిందం కా వ్యాన్ని రచించిన శంకరయ్య ను అభినందించారు. శ్రీకృష్ణ సుందర స్వామీజీ మాట్లాడు తూ జ్ఞానంతో పాటు భక్తి భౌతి క జీవితంలోని ఆశా తత్వాన్ని గ్రహించి భగవంతుని పై లీన మవ్వాలని ఈ కావ్యం సూచి స్తుందని అన్నారు. భజ గోవిం దం ఇహంలో సుఖాన్ని పరము లో మోక్షాన్ని అందించి భగవ ని లో లీలం చేస్తుందని అన్నా రు. జగద్గురువు ఆదిశంకరా చార్యులు ఆ ద్వైత్వ సిద్ధాంతా న్ని పునరుద్ధరించి భారత దేశా న్ని పరమ వైభవ శక్తిగా తీర్చిది ద్దారని, తన 32 సంవత్సరాల జీవిత కాలంలో భారతదేశంలో నలుమూల పర్యటించి మఠా లను, పీఠాలను స్థాపించి సనా తన ధర్మాన్ని పునర్జీవంప చేసి నారని, శ్రీ శంకరాచార్యులు సా క్షాత్తు శివుని అవతారమే అని, బాల్యంలో సన్యాసం సేకరించి దేశవ్యాప్తంగా పెరియాటించి నలుమూలలుగా నాలుగు పీ ఠాలను స్థాపించినారని అన్నా రు. ఆది శంకరాచార్యుల వారు రచించిన భజగోవిందం లేదా మోహం ముద్గర అనేది ఒక ప్ర సిద్ధ సంస్కృత భక్తి కావ్యం ఇది భక్తితో పాటు జ్ఞానం ప్రాముఖ్య తను నొప్పి చెప్తుందని, ము ఖ్యంగా వృద్ధాప్యంలో ఒంటరి వాడు అవుతాడని, ఇతరులు అతని పట్టించుకోరని సూచి స్తుందని, ఈ కావ్యం మానవ జీవితంలో నిరంతర అస్థిరత లను వివరిస్తూ భగవంతునిపై ఆకుంటే వత్తి కలిగి ఉండడం ముఖ్యమని తెలియ జేస్తుంద ని, మన ప్రభువులు అజ్ఞానా న్ని తొలగించి బహునిచో లీలం చేస్తుందని, ఇప్పుడు నిరంతర గోవింద నామంలోని లీలను పోతామని అన్నారు. ప్రతి ఒ క్కరూ నిరంతరము ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని కోరారు. మనిషి దుఃఖము అనుభవం తోనే మనిషిలో మార్పు వస్తుం దని,దుఃఖాన్ని అనుభవించిన మనుషులు మాత్రమే అనుభ వం వస్తుందని అన్నారు. భజ గోవిందం లో 31 శ్లోకాలు ఉ న్నాయని అన్నారు. చొప్పదం డి కి చెందిన దండే రవీందర్ మాట్లాడుతూ గురుదాస్ మీట్ట పల్లి శంకరయ్య భజగోవిందం కావ్యం అనే గ్రంధా సంస్కృతం నుంచి తెలుగులో అనువదించ డం చాలా సంతోషకరమైన వి షయమని అన్నారు. ఆధ్యాత్మిక ప్రబోధకులు కుమ్ర యాదవ రావు గురూజీ మాట్లాడుతూ జగద్గురువు ఆదిశంకరాచార్య లు 8వ శతాబ్దంలో ఫిస్టుషక ము 788 నుంచి 820లో కేరళ లోని పూర్ణా నది ఒడ్డున ఉన్న కాలడి గ్రామంలో జన్మించి ఆ ద్వైత్వ సిద్ధాంతాన్ని ప్రదర్శించి భారతదేశాన్ని పరమ వైభవ శక్తిగా తీర్చిదిద్దారని 32 సంవ త్సరాల జీవిత కాలంలో భార తదేశంలో నలుమూలలో పర్య టించి మఠాలను, పీఠాలను స్థాపించి, సనాతన ధర్మాన్ని పునర్వింపజేసిన గొప్ప మహెూ న్నత వ్యక్తి సిరి శంకరాచార్యులని సనాతన ధర్మాన్ని పునిర్జావింపు చేసిన మహెూన్నత వ్యక్తి ఆది శంకరాచార్యులని అన్నారు. ఇంద్రవెల్లి మారుతి మహారాజ్ మాట్లాడుతూ గురుదాస్ మిట్ట పల్లి శంకరయ్య సాస్కృతం నుంచి తెలుగులో అనువదించి న భజగోవిందం కావ్యం రచిం చడం వాళ్ల జీవితం ధన్యమైం దని అన్నారు.

# లోక్ అదాలత్ కు భారీ స్పందన

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**3538 కేసుల పరిష్కారం**

**300 ఎఫ్ఐఆర్,577 ఈ పెట్టి, 2661 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు ల పరిష్కారం**

**16 సైబర్ క్రైమ్ కేసులలో బా ధితులకు రూ 1,25,853/- తి రిగి అందజేత**

**లోక్ అదాలత్ విజయానికి కృ షి చేసిన సిబ్బందికి అభి నంద నలు తెలిపిన జిల్లా ఎస్పీ**

**లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ని ర్వహించిన న్యాయ సేవా అధి కార సంస్థకు ప్రత్యేక అభినంద నలు**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16, (ప్రజా జ్యోతి):** నవంబర్ 15న జరిగిన ప్రత్యేక జాతీయ లోక్ అదాలత్ కార్య క్రమానికి జిల్లా ప్రజల నుండి భారీ స్పందన వచ్చిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎ స్ తెలియజేశారు. ఆదివారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ లోక్ అదాలత్ కార్యక్ర మంలో పరిష్కరించిన కేసుల వివరాలను వెల్లడించారు. రాజీమార్గమే రాజమార్గం అంటూ జిల్లా ప్రజలు విశేష స్పందనను చూయించి రాజి కుదుర్చుకొని ఇరు వర్గాల కాక్షి దారులు విజ యవంతంగా కేసులను పూర్తి చేసుకున్నారని తెలిపారు. జి ల్లాలోని పరిష్కరించ బడిన కే సులు మొత్తం 3538 కేసులు గా గుర్తించబడినదని తెలిపా రు. ఇందులో ఐపిసి కేసులు 300 పరిష్కరించగా, 577 ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2661 ఉండగా వాటికి రూ 26,61,000/- ఫైన్ విధిం చినట్లు తెలిపారు. వీటన్నింటి కీ అదనంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన 57 సైబర్ క్రైమ్ కే సులలో బాధితులు పోగొట్టుకు న్న 10,50,880/- ఉత్తర్వులు వచ్చినట్టు, వచ్చిన వాటిలో డ బ్బులో రూ 1,25,853/- తిరిగి వారి అకౌంట్లో జమ అయినట్టు తెలిపారు. ఎఫ్ఐఆర్ కేసులలో ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఎక్సైజ్ కేసులు, నేర నిరూపణ ఉన్న నిందితు లు స్వయంగా న్యాయ స్థానా లకు హాజరై తప్పులను ఒప్పు కోవడంతో ఈ కేసులను పరి ష్కరించినట్లు తెలిపారు. పోలీ స్ స్టేషన్లో నమోదైన కొట్లాట, భార్యాభర్తల మధ్య గల వివా హ సంబంధమైన వివాదము లు, అత్తింటి వారి వేధింపులు, అన్ని రకాల క్రిమినల్ కేసులు, నిందితులు బాధితులు కలిసి హాజరై రాజీమార్గంలో రాజీ ప డటంతో కేసులను కొట్టివేసిన ట్లు తెలిపారు. కేసులను పరి ష్క రించడంలో కీలక పాత్ర పోషిస్తూ విధులను నిర్వర్తించి న కోర్టు డ్యూటీ అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినం దించారు. జిల్లా పోలీసు వ్యవ స్థతో వివిధ సమావేశాలు ఏ ర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృ షి చేసిన జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కే ప్రభాకర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమ స్యలను పరిరక్షిస్తూ కోర్టు డ్యూ టీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావ డానికి కృషిచేసిన పోలీసు సి బ్బంది, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సైబర్ క్రైమ్ డిఎస్పి హసిబిల్లా, ఎస్ఐలు నరేష్, హకీం, సిబ్బంది వెంకట మ్మ, సుభాష్ యాదవ్, శ్రీనివా స్, లఖన్, వినోద్ సిబ్బంది త దితరులను జిల్లా ఎస్పీ ప్రత్యే కంగా అభినందించారు.



# సిర్పూర్(టి) మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రత్యేక లోకాదాలత్

**రూ.3,19,300జరిమానా వసూలు247 కేసుల లోక్ అదాలత్**

**చైర్మన్-కం జూనియర్ సివిల్ జడ్జి అజయ్ ఉల్లం**

**సిర్పూర్ (టి) నవంబర్ (క్రైమ్ మిర్రర్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ ఈ లోక్ అదాలత్ ముఖ్య కార్యక్రమం లోక్ అదాలత్ చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి అజయ్ ఉల్లం అధ్యక్షతన నిర్వ హించారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కాంప్రమైజ్ కేటగిరీలో ఐపీసీ,ఓఎస్ డిక్లరేషన్ ఇంజక్షన్ డివిసి కేసులు కలిపి మొత్తం 21 కేసులు రాజీమార్గమే రాజ మార్గం ద్వారా పరిష్కరించ బడ్డాయని అన్నారు. అదేవిధంగా అడ్మిన్ విభాగంలో 74 సీసీ, 152 ఎస్టిసి కేసులు నమోదు కాగా 226 కేసులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మరియు జరిమాన రూపంలో సీసీ కేసుల నుండి 2,37,350, ఎస్ టి సి కేసుల నుండి రూపాలు 81,950 వసూలు కాగా మొత్తం3,19,300 ఆదాయం వచ్చిందని తెలిపారు. ప్రత్యేక లోక్ అదాలత్ లో మొత్తం 247 కేసులు పరిష్కరించడం జరి గిందని కోర్టు అధికారులు పేర్కొ న్నారు.ప్రజలు తక్కువ వ్యవధిలో



సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్ లు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్య క్రమంలో న్యాయవాదులు కిషోర్ కుమార్,సతీష్ కుమార్,కళ్యాణ్ మతిన్ తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి తహసీల్దార్ కార్యాలయం ఎదుట భూ బాధితుల గోడు వర్ణనాతీతం

**వాంకిడి,నవంబర్26(ప్రజా జ్యోతి ):** వాంకిడి మండలం కేంద్రంలో ఖమనా గ్రామానికి చెందిన భూ బాధితుల గోషా రోజురోజుకు పెరుగుతుంది.న్యాయం కోసం చంటి పిల్లలను పట్టుకుని కార్యాలయం చుట్టుపక్కల న్యాయం కోసం తిరుగుతున్నారు. భూమి వేరే వారికి అక్రమంగా పట్టా అయిందని ఇదివరకు ఒక రోజు కార్యాలయంలో ఆందోళన చేపట్టిన బాధితులను ఎమ్మార్వో కవిత న్యాయం చేస్తానని అనడంతో అదేరోజు వెనుదిరిగామన్నారు.గత నెల 15 తారికు గ్రీవిన్స్ లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశామన్నారు.కలెక్టర్ స్పందించిన ఏమ్మార్వోకి ఫిర్యాదు చేయండి అంటే ఆ ఫిర్యాదు ను ఏమ్మార్వో కవితకు ఇచ్చామన్నారు. ఎమ్మార్వో కవిత రెండురోజుల్లో న్యాయం చేస్తామని నమ్మించి ఇప్పుడు స్పందించడం లేదని కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.అక్రమంగా పట్టా చేయకండని ఫిర్యాదు చేస్తే అదే నెలలో 22 తారికు వేరే వారికి పట్టా చేశారని వాపోయారు. ఇక రోజులు కాలయాపన చేయడంతో బాధితులు భూమి ఇక చేతికి రాదని మరోమారు ఆందోళన వ్యక్తం బాట పట్టారు.. ఖమనా శివారులోని సర్వే నంబర్ 285లోని లోబడే విమల భూమిని అక్రమంగా వేరేవారికి పట్టా చేసిన గత ఎమ్మార్వో మధుకర్ ను సస్పెండ్ చేయాలని బాధితులు, ఖమనా మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ డిమాండ్ చేశారు. అయితే ఎమ్మార్వో కవిత బాధితులను చూసినట్టుగా దర్జాగా వారి ముందే తనకేమీ తెలియనట్టుగా కారులో వెల్లుపోవడం స్థానికులను కలచివేసింది. బాధితులు తీవ్రస్థాయిలో మండి పడటంతో కానిస్టేబుల్స్ సైతం అక్కడే ఉండటం గమనార్హం. తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు తలుపులు మూసి రహస్య చర్చలు జరుపుతున్నారని భూ బాధితులు విమల, ఇద్రే ప్రవీణ్ ఆరోపించారు. భూమి ఆక్రమణకు గురైందని కార్యాలయానికి వచ్చిన తమను అధికారులు లోపలికి రానివ్వకుండా తలుపులు మూశారని వారు వాపోయారు. న్యాయం చేయమని ప్రాధేయపడిన వేడుకున్న కనికరించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఐదు లక్షల రూపాయలను లంచం తిని అక్రమంగా దొంగ పట్టా చేసారని ఆరోపించారు. కార్యాలయం తలుపులు మూయడంతో



బాధితులు మీడియాకు సమాచారం ఇవ్వగానే అధికారులు కార్యాలయం తలుపులు యధావిధిగా తెరిచారని పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు.తమకు న్యాయం జరగకపోతే కార్యాలయంలో మందు తాగి చపోతామని తెలిపారు. తమ భూమిని తమకు పట్టా చేసి ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు అడుగులు, ఎమ్మార్వో ఈ ఘటన పై ఎవరికి అంతుచిక్కని రహస్యంగానే కథనం కొనసాగుతుందని తెలుస్తుంది. స్పష్టత రావాలంటే ఎమ్మార్వో కవిత మీడియా ముందుకు రావాలి బాధితులకు జరిగిన అన్యాయాన్ని వివరించి న్యాయం చేస్తామని హామీ ఇస్తే గాని కొలిక్కిరాని కథగా ఈ భూ కబ్జా అక్రమ పట్టా కథనం తెలియాల్సి ఉంది.కాగ మండలంలోని ప్రజలు ఎమ్మార్వో రియాజ్ ఆలీ తర్వాత ఎమ్మార్వో కవిత వాంకిడి తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్లు వచ్చిన అక్కడ కూర్చోని ఏమ్మార్వోకి సమస్యలు చెప్పుకోవడానికి సదుపాయం ఉండేది ఇప్పుడు ఈమె వచ్చిన నుంచి అక్కడ కూర్చొని చెప్పడానికి కనీసం కుర్చీలు కరువని మండల ప్రజలు కార్యాలయానికి వచ్చే బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ప్రజల బాగోగులు కష్టసుఖాలను తెలుసుకుని పైస్థాయి అధికారులు చేరవేయడం పరిష్కరించడం లాంటివి చేస్తారు. అస్సలు అక్కడ కూర్చోడానికి కనీసం కుర్చీలు ప్రజలు లేనప్పుడు ఇక సమస్యలు ఎం తీరుతాయని ప్రజల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు జాగ్రత్తలు తప్పనిసరి

**అమాయక ప్రజలు చైతన్యంగా ఉండాలి**

**ఈవారం జిల్లాలో 11 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 16, (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా రోజురోజుకు సరికొత్త రీతులలో సైబర్ నేర గాళ్లు ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో, జిల్లా ప్రజలకు ఎ లాంటి ఇబ్బందులు కలగకుం డా జిల్లా పోలీసులు దానికి తగ్గట్టుగా ప్రజలలో అవగాహ న కార్యక్రమాలు చేపడుతూ ప్ర జలను చైతన్యపరచడం జరు గుతుందని జిల్లా అఖిల్ మ హాజన ఐపిఎస్లి తెలిపారు.ఈ వారం జిల్లా సైబర్ కార్యాల యానికి 11 ఫిర్యాదులు అం దాయని తెలిపారు. సైబర్ నేరా నికి గురైన వెంటనే ప్రజలు 1930 కి సంప్రదించాలని లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ లో తమ ఫిర్యాదులను నమోదు చేయా లని, ఆర్థికపరమైన నష్టాలు జ రిగిన వెంటనే బాధితులు గ్ర హించి ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న డబ్బు బ్యాంకుల లో ఆపి ఉంచే విధంగా చర్య లు జరుగుతాయని తెలిపారు. సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని, గంటలోపు ఫి ర్యాదు చేసిన బాధితులకు పూ ర్తి న్యాయం జరిగే ఆస్కారం ఎ క్కువ శాతం ఉన్నందున,మోస పోయినామని గ్రహించిన వెం టనే ఫిర్యాదులను త్వరగా న మోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఏఐ ఆ ధారిత వీడియో కాల్స్ తో ప్రజ లను మోసం చేసి డబ్బులను అడిగి ప్రయత్నాలు జరుగుతు న్నాయని, వాటిపట్ల అప్రమ త్తంగా ఉండాలని సూచించా రు. అదేవిధంగా సైబర్ నేరాల లో ముఖ్యంగా డబ్బు అవస రం ఉన్నవాళ్లకు సైబర్ నేరగా ళ్లు లోన్ ఆశతో తక్కువ సమ యంలో ఎక్కువ డబ్బులను అందజేస్తామని మోసం చేసే ప్ర యత్నాలు జరుగుతాయని తె లిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకా శాలు కల్పిస్తాం, డబ్బు చెల్లిం చాలి అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు.

# తెలంగాణ లో చిరంజీవి గా నిలిచిపోయిన కవి అందెశ్రీ

**మంచిర్యాల జిల్లా సాహితీ సంరక్షణ సమితి సంస్థ కవులు**



**మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ లో చిరంజీవి గా నిలిచిపోయిన కవి అందెశ్రీ అని , డాక్టర్ అందెశ్రీ మరణం తెలుగు సాహితీ లోకానికి తీరని లోటని కవులు అభిప్రాయపడ్డారు. జిల్లా సాహితి సంరక్షణ సమితి నవంబర్ మాస మొదటి సమావేశం మంచిర్యాల పట్టణం ఓవర్ బ్రిడ్జి దగ్గర శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లిష్ మీడియం పాటశాలలో ఆదివారం మంచిర్యాల జిల్లా సాహితీ సంరక్షణ సమితి సంస్థ అధ్యక్షుడు దండనాయకుల వామన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఈ సంస్థ గౌరవ అధ్యక్షులు బిజుమళ్ళ ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, బెల్లాల సుగుణాకర్, పోటు హైమవతి విద్యార్థులు హాజరయ్యారు . ఈ సందర్భంగా కవులు మత్లడుట, కవి అందెశ్రీ రచించిన నిప్పుల వాగు, అందెల సందెడి, మన దివంగత అందెశ్రీ యని, ప్రముఖ తెలంగాణ ఆశు కవి, వాగ్గేయ కారుడు తెలంగాణ రాష్ట్ర గీతంతో తెలంగాణ రాష్ట్ర ప్రతీ గుండె గుండెన గుడి కట్టుకున్న కవి అని కొనియాడారు . పశువుల కాపరిగా, కూలిగా,తాపె మేస్త్రీ గా ఊహించని బీదరికాన్ని అనుభవించి నిరక్షరాస్యు ని నుండి డాక్టరేట్ స్థాయి వరకు ఎదగడం ఊహించని పరిణామమని, శృంగేరి పిఠాది పతులు శంకర్ మహరాజ్ ద్వారా ఉత్తెజతులై బిరుదు రాజు రామరాజు గ ద్వారా ప్రేరణ పొందిన గొప్ప కవి అన్నారు . ఇంతటి గొప్ప కళాకారులూ, ఎన్నెన్నో గీతాలు రాసి పాడి ప్రత్యక్షంగా తెలంగాణ ఉద్యమంలో పోరాడి తెలంగాణ రాష్ట్ర గీతమే కాక, సిని గీతాలు, ఎన్నెన్నో జీవిత పాఠాలను పాటలుగా మలిచారని, నేటి మనిషి జీవితాన్ని ఆవిష్కరిస్తూ మాయమై పోతున్న దమ్మ మనిషన్నవాడు అనే సందేశాత్మక గీతం, సినిమాలోను మంచి అందెవేసిన చేయిగా రాణించిన మన అందెశ్రీయన్నారు .కొమ్మ చెక్కితే బొమ్మ రా కొలిచిమొక్కితె అమ్మ రా, గలగలపారే సెలయేరమ్మా, ప్రకృతి ని ప్రజా సమస్యలను గేయరూపంలో ఆవిష్కరించగల కవిగా,తెలంగాణ అస్థిత్వాన్ని నినదించిన కవి అందెశ్రీ అన్నారు .



## మండలంలో ఉచిత చేపపిల్లల పంపిణీ

జైపూర్: నవంబర్ 16 (ప్రజా జ్యోతి): జైపూర్, మండల కేంద్రంలో ఆదివారం చేపపంట అభివృద్ధి దిశగా భారీ స్థాయిలో చేపపిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చెన్నూరు ఎమ్మెల్యే, కార్మిక%-%ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఇందారం, కుందారం, బెజ్జాల, శెట్టిపల్లి, వేలాల, కాన్పూర్ గ్రామాల చెరువులతో సహా మొత్తం 32 చెరువుల్లో ఉచిత చేపపిల్లలను వదిలారు. ప్రతి గ్రామంలోని చెరువుల్లో చేపపిల్లలు అందుబాటులోకి రావడంతో మత్స్యకార కుటుంబాల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి, పాడి మత్స్య పరిశ్రమల పురోగతికి ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యంగా ముదిరాజుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. మండలవ్యాప్తంగా 10 లక్షల పైగా చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. చేపపిల్లలను శాస్త్రీయ పద్ధతిలో పెంచి ఆర్థికంగా ముందుకు సాగాలని మచ్చ పారిశ్రామిక సహకార సంఘాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, వేముల రవి, ఎంపీవో శ్రీపతి బాపురావు, కల్కి రమేశ్, గుడుగుల సాగర్, లింగన్న, మత్స్యశాఖ అధికారులు శ్రావణ్, రాజేష్, రవితేజ, మచ్చ సహకార సంఘాల అధ్యక్షులు బాలయ్య, గోపాల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించి జాతీయ స్థాయి వరకు వెళ్లి సత్తా చాటాలి

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి ) :యువత క్రీడల్లో రాణించి జాతీయ స్థాయి వరకు వెళ్లి సత్తా చాటాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి కోరారు . బీజేపీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ళ జోనల్ అధ్యక్షులు అమీరిశెట్టి రాజ్ కుమార్ తండ్రి స్మారకార్థం మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న అమీరిశెట్టి భూమయ్య ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ను ఆదివారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొన్నారు .. జనసేన టీమ్ , సాయి కుమార్ 11 మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో జనసేన టీమ్ ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా రఘునాథ్ జనసేన టీమ్ కు విన్నర్ ట్రోఫీ తో పాటు 30 వేల క్యాష్ ప్రైజ్ ను అందజేశారు. అలాగే రన్నర్ జట్టు సాయి కుమార్ 11 టీమ్ కు రన్నర్ ట్రోఫీ 15 వేల క్యాష్ ప్రైజ్ ను అందజేశారు . ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్ కుమార్, అమిరిశెట్టి మల్లేష్, గాజుల ముఖేష్ గౌడ్, ఆవుల సాయి కుమార్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, జోగుల శ్రీదేవి, బెల్లంకొండ మురళి, కుర్రె చక్రవర్తి, గడ్డం స్వామి రెడ్డి, రాకేష్ రెన్వ , తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద బీమా పథకం అమలులో దేశానికి ఆదర్శం సింగరేణి

మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి ) : ప్రమాద బీమా పథకం అమలులో దేశానికి ఆదర్శం సింగరేణి సంస్థ అని, సింగరేణి బాటలో పలు రాష్ట్రాల్లో ప్రమాద బీమా పథకం అమలు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా అమలు జరుపుతున్న కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఈరోజు దేశానికి ఆదర్శప్రాయం అయిందని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ .బలరామ్, ఐఆర్ఎస్ తెలిపారు. మహమ్మద్ అబ్దుల్ అజీమ్ 25, ఫిబ్రవరి ,2025 న ఖమ్మం లో జరిగిన ప్రమాదం లో మరియు బట్టు రాజేశ్వర రావు గారు 2, ఫిబ్రవరి, 2024 న రైలు ప్రమాదం లో మరణించారని, మృతి చెందిన సింగరేణి ఉద్యోగులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కార్పొరేట్ శాలరీ అకౌంట్ ఉందని, ఈ నేపథ్యంలో మహమ్మద్ అబ్దుల్ అజీమ్ ,బట్టు రాజేశ్వర రావు ల కుటుంబాలకు 2024 సంవత్సరం లో ఉన్న ఎంఓయూ ప్రకారం బీమా వర్తించిందన్నారు. దేశంలో ఏ ఇతర రాష్ట్రాలు, ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా సింగరేణి సంస్థ తొలిసారిగా బ్యాంకుల వారితో మాట్లాడి గరిష్టంగా కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు జరపడం జరిగిందని, దీనివల్ల ప్రమాద బాధిత మృతుల కుటుంబీకులకు ఆర్థికంగా గట్టి భరోసా లభిస్తోందన్నారు. సింగరేణిలో అమలు జరుగుతున్న ఈ



ప్రమాదమే పథకాన్ని అసోం, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలతో పాటు కోల్ ఇండియాలో కూడా అమలులోకి తీసుకువచ్చారన్నారు. బీమా రంగంలో విప్లవాత్మక పథకానికి మన రాష్ట్ర ప్రభుత్వ చొరవ సింగరేణి ముందడుగే కారణమన్నారు. ఉద్యోగులు ఎప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని సంస్థ ఎప్పుడూ ఆశిస్తుందని అయితే అనుకోని ప్రమాదాల వల్ల ఉద్యోగం మృతి చెందితే ఒక్కసారిగా ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో, బ్యాంకులో వారితో మాట్లాడి శాలరీ అకౌంటు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు జరపడం జరిగిందని, కాంట్రాక్టు కార్మికులకు కూడా సుమారు 40 లక్షల వరకు ప్రమాద బీమా పథకాన్ని అమలు జరుపుతున్నామని తెలిపారు .ఈ కార్యక్రమం లో డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్( ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే వెంకటేశ్వర్లు, డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, ఐఎఎస్ ఎస్.బి.ఐ. రీజనల్ మేనేజర్ సత్యనారాయణ లు ప్రమాద బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## నాణ్యమైన తేనెను మంచిగా

మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి ) : నాణ్యమైన తేనెను మంచిగా మార్కెటింగ్ చేసి మహిళలు ఆర్థికంగా ఎదగాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆకాంక్షించారు . సి ఎస్ ఆర్ కార్యక్రమం కింద మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, త్రిపుర సహకారంతో కొత్తగూడెం ఏరియాలో ప్రాజెక్ట్ ప్రభావిత మహిళలకు తేనెటీగల పెంపకం లో సమగ్ర శిక్షణ ఇచ్చి తేనెటీగల బాక్స్ లను మరియు వాటికి సంబంధించిన కిట్లను ఇచ్చిన మహిళలు తొలిసారిగా సేకరించిన తేనెను సిఎండి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి సంస్థ కోట్లాది రూపాయల వ్యయంతో అనేక నిర్మాణాలను సమీప గ్రామాల్లో చేపడుతుందని, అలాగే స్థానికుల ఉపాధి అవకాశాలు పెంచడం కోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను ఎన్నో ఉచితంగా అందిస్తోందన్నారు. అందులో భాగముగా తేనెటీగల ను పంపిణీ చేశామని, సహజసిద్ధం గా తయారైన ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.శాలేమ్ రాజు, జిఎం(పర్సనల్)



వెల్ఫేర సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) (ఈఈ సెల్) %=జ% ఏజీఎం మురళీధర్, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) ఆసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కార్పొరేట్ ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిథ్య సంఘం (ఐఎన్టియూసి) ఎస్.పితాంబర రావు సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.వెంకటా చారి, డిజిఎం (పర్సనల్) లు జీ.వి. మోహన్ రావు, కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, తేనెటీగల పెంపకం దారులు సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల రన్ ఫర్ జస్టిస్

మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి ) : బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని వివిధ బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం స్థానిక బాయ్స్ హై స్కూల్ ఆవరణలో రన్ ఫర్ జస్టిస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రంలో అధికారాన్ని అనుభవిస్తున్న బిజెపి పార్టీ మెజార్టీ వర్గమైన బీసీల పట్ల తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని, తక్షణం 9వ షెడ్యూల్ లో బీసీ రిజర్వేషన్ బిల్లులని చేర్చాలని, ఇతర రాష్ట్రాల్లో ముస్లింలకు అభ్యంతరం చెప్పని బిజెపి పార్టీ తెలంగాణలో సాకులు వెతకడం తగదని హెచ్చరించారు. రాజ్యాంగ పరమైన రిజర్వేషన్లనే తాము కోరుతున్నామని పార్టీ పరంగా రిజర్వేషన్లతో సరిపుచ్చుతామంటే



తిప్పికొడతామని, బీసీ బిడ్డల సహనాన్ని పరీక్షించవద్దని, దేశవ్యాప్త సమరశీల పోరాటాలకు తాము సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ నీలకంఠేశ్వర గౌడ్, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, డాక్టర్ రఘునందన్, రాజేశం గౌడ్, సీనియర్ అడ్వకేట్ కర్రె లచన్న, వేముల మల్లేష్, రాజేష్, శ్రీనివాస్ గౌడ్, గుండు రాజేష్, మనోహర్, అశోక్, కొండలరావు, రాజబాబు, కలీం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఎమ్మెల్యే పై ఆరోపణలు అవాస్తవం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి.

ఝ**తాండూర్ నవంబర్ 16 ప్రజాజ్యోతి:** అభివృద్ధి దయంగా ముందుకు సాగుతున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పై ఆరోపించడం సరికాదని తాండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా, సీనియర్ నాయకులు సిరంగి శంకర్ అన్నారు . ఆదివారం రోజున తాండూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ నాయకులు కొందరు నిన్న ఎమ్మెల్యే పై అసత్యపు ప్రచారం చేశారు కానీ బెల్లంపల్లి ప్రజలకు అన్ని వాస్తవాలు తెలుసు అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు మహిళల అభివృద్ధికై అన్ని పథకాలు అన్ని పథకాలు నేరుగా ప్రజలకే అందే విధంగా చూస్తూ బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చెందాలని అహర్నిషం కష్టపడుతూ కార్యకర్తలకు సైతం అన్ని ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు అందేలా చూడాలని ఎమ్మెల్యే ప్రతిక్షణం అంటూ ఉంటారు కానీ కొందరు ఈ అభివృద్ధిని జీర్ణించుకోలేక ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోండి అని వారిని హెచ్చరించారు బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధిని




చూసి కొందరు నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు తప్ప ఏదీ లేదు అభివృద్ధిని అడ్డుకోవడం తప్ప మరో పని లేని నాయకులు ప్రజల కొరకు మాట్లాడడం మాట్లాడడం మరియు ప్రజా నాయకుడిని విమర్శించడం సరికాదు ఇప్పటికైనా ఈ నాయకులు ఎమ్మెల్యే గారిని క్షమాపణ కోరాలని లేనిచో ప్రజలే వారికి బుద్ధి చెప్తారని వారన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్నాయకులుఎస్. భూమయ్య, మాసాడి తిరుపతి, విష్ణు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న యువ కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారు

**మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** అధికారుల నిర్లక్ష్యంతో అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న యువ కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని, దీనికి అధికారుల సంఘం సమాధానం చెప్పాలని ఎచ్ ఎంఎస్ జనరల్ సెక్రటరీ, జేబిసిసిఐ సభ్యులు రియాజ్ అహ్మద్ విమర్శించారు . ఎచ్ ఎంఎస్ కార్యలయం లో జరిగిన సమావేశంలో మాట్లాడారు . అధికారుల సంఘం తమ యూనియన్ పై చేసిన ఆరోపణలను ఎచ్ ఎంఎస్ తీవ్రంగా ఖండిస్తుందని, దాన్ని వెంటనే వెన్నక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు . 27, జూలై ,2024 లో జిడికే -2 ఇంక్లైన్ లో జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలపాలు అయ్యారని, అందులోని ఇద్దరు కార్మికులు తుడి సంపత్ , నోయల్ రాజ్ పరిస్థితి ఇప్పటి దారుణంగా ఉందని, అయిన కూడా వారిని అండర్ గ్రౌండ్ ఫిట్ ఎలా ఇస్తారని ప్రస్నించారు. వారికి జరిగిన అన్యాయం అన్ని కార్మికుల దృష్టికి తీసుకెళ్లిందన్నారు .ప్రమాదాలకు కారణమైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం



లేదని, కార్మికుల సేఫ్టీ గురించి మాట్లాడిన వారికి మాత్రం సస్పెన్షన్లు ఛార్జ్ షీట్లు ఇచ్చారని, ఇది ఎక్కడి న్యాయమని అన్నారు జనరల్ మేనేజర్ ఒక్క అధికారులకే జి.ఎం కాదని కార్మికులకు కూడా అని తమ ఉనిఒన పై ఇచ్చిన స్టేట్మెంట్ నీ అధికారులు వెంటనే వెన్నకి తీసుకోవాలన్నారు కార్మికుల సమస్యల గురించి మాట్లాడే హక్కు ఒక్క జేబిసిసిఐ సంఘానికి ఉందన్నారు .

# బీసీ న్యాయహక్కుల కోసం మందమర్రి ఏకకంఠం!

**మందమర్రి, నవంబర్ 15(ప్రజాజ్యోతి):** అంబేద్కర్ చౌరస్తా వద్ద విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించిన రన్ ఫర్ బీసీ జస్టిస్ ఆదివారం విజయవంతంగా జరిగింది. పట్టణ అధ్యక్షుడు సకినాలు శంకర్ ఆధ్వర్యంలో మార్కెట్ కూడలి వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీసీ బాంధవులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ల వెంకటేష్ బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీ బిల్‌ను పార్లమెంటులో చర్చకు పెట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ బీసీ జేఏసీ అష్టాంగ ఆందోళనలలో భాగంగా ఈ రన్ చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు. బత్తుల సతీష్ బాబు, ప్రభాకర్, సారంగపాణి, నర్సోజి, రామ్ చందర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పై అనేక కథనాలు

**ఆసిఫాబాద్ ,నవంబర్ 16 (ప్రజాజ్యోతి):** సమాజంలో మీడియా పాత్ర కీలకం అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రుప్నర్ రమేష్



అన్నారు.జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా ఆదివారం బీసీ సంఘం కార్యాలయంలో సాయంత్రం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియుడబ్ల్యూజే -ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ లకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ స్పృహతో జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ అనేక సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పై అనేక కథనాలు రాస్తూ సమస్యలు పరిష్కారం కోసం పాత్రికేయులు కృషి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగాడే మారుతి పటేల్ , బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్,ఆర్ ఎం పి వైద్యుల మండల అధ్యక్షుడు పొన్నాల నారాయణ, బీసీ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సిరికొండ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# 150 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం

**మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** ఇల్లందు ఏరియాలోని టేకులపల్లి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 150 కిలోవాట్ల రూఫ్‌టాప్ ఆన్‌గ్రిడ్ సోలార్ ప్రాజెక్ట్‌ను ఆదివారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ ఎన్. బలరాం నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన సోలార్ ప్లాంట్ నిర్మాణం, పనితీరు, ఉత్పత్తి సామర్థ్యం వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఇంజనీరింగ్ అధికారుల నుంఛి వివరాలను తెలుసుకున్నారు. తరువాత సిఎండీ రేగళ్లపాడు లైబ్రరీ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ ప్రజలతో మాట్లాడి లైబ్రరీ పనులను తొరగా జరిగేలా చుడాలన్నారు. ఈ సంధర భంగా ఇల్లందు ఏరియా జియం. వి. కృష్ణయ్య తో సోలార్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన సాంకేతిక అంశాలు, శక్తి ఆదా సామర్థ్యం, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు . ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జి. యం. డి రామస్వామి, కె. ఓ. సి. పి. ఓ. గోవిందా రావు, డి.జి.యం (పర్సనల్) అజ్మీర తుకారాం, డి.జి.యం (సివిల్) రవికుమార్,డి. జి. యం. ఐ ఇ డి ప్రభాకర్, డి.జి.యం (వర్క్ షాప్) నాగరాజు, తదితర అధికారులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాంకు ఆత్మీయ సన్మానం

**మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సకల జన సేనాని ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం కు మంచిర్యాల నివాసి, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం అధ్యక్షుడు, బిసి సంఘాల జిల్లా నాయకుడు, రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు తెలంగాణ ఉద్యమ కారుడు గజెల్లి వెంకటయ్య ఆదివారం ఆత్మీయ సన్మానం చేశారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సుచిత్ర ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగుతున్న తెలంగాణ జన సమితి మంచిర్యాల జిల్లా ప్లీనరీకి హాజరైన తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఆచార్య కోదండరాంను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు .



# బీసీ రిజర్వేషన్లు తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని రన్ ఫర్ సోషల్ జస్టిస్ లో డిమాండ్




**ఆసిఫాబాద్ నవంబర్ 16 ప్రజా జ్యోతి:** రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి శాశ్వతత్వం కల్పించాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'రన్ ఫర్ సోషల్ జస్టిస్' కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అజ్మీర్ శ్యామ్ నాయక్తో కలిసి ఆయన ప్రారంభించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి కొమరం భీం చౌక్ మీదుగా జనకాపూర్ వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. బీసీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన హక్కులు, సామాజిక న్యాయం అమలు చేయలేకపోతున్నాయని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీలను ఒక వేదికపైకి తీసుకువచ్చి, ప్రధానమంత్రిని కలిసి ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని, రానున్న రోజుల్లో మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఖకార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ సాయికృష్ణ, బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్, పొన్నాల నారాయణతో పాటు బీసీ సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# ఆపదలో రక్తదానం చేసిన కాంగ్రెస్ నేత




**జైపూర్:నవంబర్ 16 (ప్రజా జ్యోతి):** ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకుడు మండలంలో ప్రశంసలు పొందుతున్నారు. బి పాజిటివ్ గ్రూప్ రక్తం అత్యవసరంగా కావాలన్న సమాచారంతో జైపూర్ మండలానికి చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి ఒక్కక్షణం ఆలస్యం చేయకుండా ముందుకు వచ్చి జనని వాలంటరీ బ్లడ్ సెంటర్‌కు చేరుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి రక్తం అందించి ప్రాణరక్షకుడిగా నిలిచారు. అత్యవసర సమయంలో చేసిన ఈ సేవా కార్యక్రమం స్థానికుల్లో ఆయనపై మరింత గౌరవాన్ని పెంచింది. ప్రజా సేవలోనే కాకుండా మానవతా కార్యక్రమాల్లో కూడా రాజకీయ నాయకులు ముందుండాలని ఆయన చర్య మరోసారి నిరూపించింది. రక్తదానం ద్వారా ప్రాణం కాపాడిన శ్రీనివాస్ రెడ్డి సేవాభావాన్ని స్థానికులు అభినందిస్తున్నారు.


# క్రీడలతో మానసిక ఉల్లాసం



**మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్ అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పాత మంచిర్యాల శ్రీ లక్ష్మీ కాలనీలోని మున్సిపల్ క్రీడా మైదానంలో ఆదివారం ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమైనవి. ఎక్సైజ్, ఇంటెలిజెన్సీ, ఆర్టీఏ తోపాటు ప్రైవేట్ బ్యాంకుల క్రీడాకారుల జట్ల మధ్య జరుగుతున్న పోటీలను మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓఎంసీసీ సీనియర్ క్రీడాకారులు అంబ్రోస్, ఎర్రం ప్రభాకర్,నిర్వాహకులు సంతోష్ లు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలని తీన్మార్ మల్లన్న పిలుపు ఇచ్చారు

**మంచిర్యాల జిల్లా టి ఆర్ పి పార్టీ అధ్యక్షుడు మహేష్ వర్మ**



**మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి ):** యువత రాజకీయాల్లోకి రావాలని తీన్మార్ మల్లన్న పిలుపు ఇచ్చారని ,మంచిర్యాల జిల్లాల్లో అన్న పిలుపు మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరుతున్నారని టిఆర్పి పార్టీ మంచిర్యా జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ తెలిపారు . మంచిర్యాల జిల్లాల్లో పార్టీ బలోపేతం కోసం మండలాల్లో పర్యటిస్తున్నట్లు ఆదివారం తెలిపారు .నేడు తాండూరు మండల యువత చేరారని, యువతతోనే సేవాభావంతో కూడిన నిజమైన ప్రజా రాజకీయాలు నిర్వహించబ డతాయన్నారు. పార్టీ సిద్ధాంతాలు, తీన్మార్ మల్లన్న పోరాట స్ఫూర్తికి ఆకర్షితులై, బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆత్మాభిమానంకొరకై ఏర్పడిన పార్టీలో కలిసి పనిచేయాలని నిర్ణయించుకుని పెద్దఎత్తున యువత తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరారని మహేష్ వర్మ అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని ఆశించిన మొదటి వ్యక్తి తీన్మార్ మల్లన్న అని, యువతరంతోనే నూతన రాజకీయాలకు, ప్రజా రాజకీయాలు, న్యాయమైన, చట్టబద్ధమైన రాజకీయాలు సేవా భావంతో నిర్వహించ బడతాయని, మేధావులు, విద్యావంతులు స్వచ్ఛందంగా పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా ఉంటేనే మన రాజ్యాధికారం మనకు దక్కుతుందని, ఎవరెంతో వారికంత ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వచ్చేది బీసీల రాజ్యమే అని, పరాయి పార్టీ జెండాలను పక్కనబెట్టి, తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరి కలిసికట్టుగా ముందుకు సాగాలని , ప్రజల పక్షాన కొట్లాడే, పోరాడే నాయకులకు, యువతకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్వాగతం పలుకుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ లతీఫ్, జిల్లా నాయకులు పడాల శివతేజ, ఇప్ప కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ్ మృతి పట్ల సంతాపం తెలిపిన శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్ నవంబర్ 16 ప్రజా జ్యోతి::** జిల్లా కేంద్రంలోని విక్రమ్ సెల్ పాయింట్ యజమాని పాపిని విక్రమ్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ విక్రమ్ ఓ మంచి యువకుడు, అందరితో కలిసిమెలిసి ఉండేవాడని, ఆయన అకాల మరణం ఎంతో బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి నిజాం, దీపక్, ముండే విశ్వనాథ్, బాలకృష్ణ, శేషి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు ఆహ్వానం

**మంచిర్యాల ,16,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో ఈ నెల 30 న జరుగనున్న పెద్ద ఎత్తున జరిగే శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం పిలుస్తుంది రా అనే పేరిట అధికారులు, క్రీడాకారులు, కళాకారులు జరుపుకునే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరు కావాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ను ఆయన కార్యాలయం లో కల్సి శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం ఆత్మీయ సమ్మేళనం కమిటీ సభ్యులు కలసి గౌరవంగా ఆహ్వానించారు . ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తప్పకుండా వస్తానని సి ఎం డి హామీ ఇచ్చినట్లు డబ్లుపిఎస్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ప్రజెంట్ స్పోర్ట్స్ కమిటీ, టైర్మెంట్ స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ జి యాదిరెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు .



## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మహా సమ్మేళనం..

**మందమర్రి, నవంబర్ 15(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆత్మీయ మహా సమ్మేళన మహోత్సవం అత్యంతం ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ, వ్యాపార, ఉపాధి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఒకచోట చేరి ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకుని, చిన్ననాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, కార్యక్రమ విశిష్ట అతిథులు వక్తలు లింగం సుధాకర్ రెడ్డి, తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాస్ రావు, విభాగ్ అధ్యక్షులు డాక్టర్ కె విష్ణువర్ధన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతు హిందూ సంస్కృతి సంప్రదాయాలను, దేశ భక్తి, కథలు, ఆత్మీయత, మర్యాద, గౌరవం, మంచి ఆచారాలను పిల్లలకు బోధించడంలో ఎంతో గుర్తింపు పొందాయి శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్య సంస్థలు అని అన్నారు. ప్రస్తుత సమాజంలో భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందాలంటే శిశు మందిర్ లాంటి విద్యా పీఠంలు అవసరం అని అన్నారు. దేశభక్తులు, దైవ భక్తులు, సమాజానికి ఉపయోగ పడే వ్యక్తి నిర్మాణం జరగాలని అన్నారు. ఢిల్లీ బాంబులతో సావాసం చేస్తూ ఉగ్రవాద భావజాలంతో తీవ్రవాదులుగా తీర్చిదిద్దే చదువులు, అలాంటి వ్యక్తులు మనకు వద్దని, శాంతి కోసం విద్యను, సంస్కృతి




సాంప్రదాయాలను ప్రోత్సహించడం పాఠశాల విధానం కావాలని అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం అనంతరం బాల్య మిత్రులు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడం జీవితంలో మధురమైన ఘట్టం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్దులు చెప్పు ప్రయోజకులుగా తీర్చిదిద్దిన అప్పటి గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డి.ఎం.ఎస్) సుంకి రత్నాకర్, పూర్వ విద్యార్థి పరిషత్ సి రాజిరెడ్డి, పూర్వ విద్యార్థి పరిషత్ గుండం అశోక్ కుమార్, విభాగ్ కార్యదర్శి దహేగాం గోవిందరావు, జిల్లా కార్యదర్శి సూరం లక్ష్మీనారాయణ, పాఠశాల అధ్యక్షులు బండారు సూరిబాబు, కార్యదర్శి దాసరి రాములు, పూదారి సత్యనారాయణ, పూర్వ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల సమాన హక్కులు ప్రజాస్వామ్యం సమానత్వం స్త్రీ విముక్తి కోసం మహోత్తరమైన పోరాటాలు



**సిర్పూర్(టి) నవంబర్16, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్నగర్ మండలం బాలభారతి స్కూల్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా సెక్రెటరీ పాతాశి ప్రజారాజ్ మాట్లాడుతూ 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుండి 28 తేదీల్లో జరుగుతున్న సందర్భంలో నాలుగు రోజులపాటు జరిగే ఈ మహాసభలో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే ప్రధానమైన సమస్యలు చర్చించి, రూపొందించబోయే భవిష్యత్ కార్యాచరణ మహిళా ఉద్యమాలకు దిశనిర్దేశం చేయనున్నది. శ్రేయోభిలాషులు, పెద్దలు, ప్రజలందరూ ఆర్థిక, హార్దిక సహాయ, సహకరాలందించాలని కోరారు. జాతీయ సంఘమైన ఐద్వా, మహిళల సమాన హక్కులు, విద్యా, బాల్య వివాహాల నిషేధం, ఆస్థిహక్కు చట్టం, వరకట్న వేదింపుల నిరోధానికి ఐపీసీ 498ఎ సెక్షన్, కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్లు, గృహహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేదింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్లు తదితరాల కోసం మహత్తరమైన పోరాటాలు చేసిందని అన్నారు. సాధించుకుంది. రాష్ట్రంలో ఛీప్ లిక్కర్ ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పోరాడి, దానిని నిలువరించడంతో పాటు, లక్షల సంఖ్యలో ఉన్న ఇంటి పనివారిని సంఘటితపరిచి స్నేహ ఇంటి పని నివారణ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి, కనీస వేతన చట్టం సాధించిందని అన్నారు. పనిహక్కు, ఆహార భద్రత, మద్యం, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం తదితర అంశాలపై వేలాది మంది మహిళలను కూడగట్టి, హక్కులను సాధించుకుందని. నేడు అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభాపాఠాలు చాటుతూ "కాదేదీ మాకనర్హం" అంటూ కదం తొక్కుతున్నారని అన్నారు. ఐతే, ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. రెండోవైపు చూస్తే మహిళలపై పెరుగుతున్న హింస, అభద్రతా, నిత్యావసరాల ధరలు, వారిని సమస్యల సుడిగుండం లోకి నెట్టివేస్తున్నాయని అన్నారు. మహిళలను మళ్ళీ నాలుగు గొడలకు నిరుద్యోగం, తగ్గుతున్న స్త్రీ, పురుష నిష్పత్తి, విద్యా- వైద్యం ప్రజలందరికీ అందుబాటులో లేకపోవడం, పెరుగుతున్న పరిమితం చేసూ కేంద్ర ప్రభుత్వం తిరోగమన విధానాలు ముందుకు తెస్తున్నది. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మేధోవికాసాన్ని, ప్రజాస్వామ్యాన్ని మనువాదం సహించ లేక పోతున్నదని దేశ నలుమూలల నుండి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పదేళ్ళ కాలంలో మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత, జిల్లా కార్యదర్శి దుర్గామాత, జిల్లా ఉపాధ్యక్షులు మమతా రానా జిల్లా సహాయ కార్యదర్శి పూల్ మల్ల, జిల్లా ఉపాధ్యక్షురాలు సాహిని తదితరులు పాల్గొన్నారు.

## పురుగులు మందు త్రాగి ఒక్కరు ఆత్మహత్య, మార్గం మధ్యలో మృతి



**ఆసిఫాబాద్ నవంబర్ 16 ప్రజా జ్యోతి:** రెబ్బెన మండలం గంగాపూర్‌కు చెందిన ముంజం సంతోష్ ఆదివారం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని రెబ్బెన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## కేతేశ్వర కంకాలమ్మ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్...

**చింతలమానేపల్లి: నవంబర్ 16,(ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా కౌటాల మండల క్షేత్రంలో వెలసిన ప్రసిద్ధ కేతేశ్వర కంకాలమ్మ జాతర సందర్భంగా జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా ఉన్నారు. 2004లో వెలసిన స్వయంభు కేతేశ్వర కంకాలమ్మ గుట్ట జాతర ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో నిర్వహిస్తారు. ఈ ప్రసిద్ధ ఆలయానికి ఒక గొప్ప చరిత్ర ఉంది. కౌటాల మండల చుట్టుపక్కల 100 గ్రామాలకు వర్షాలు పడక పంట నష్టలు జరిగేవి. ఆ 100 గ్రామాలకు చెందిన ప్రజలు గుట్టపై వెలసిన స్వయంభు, కేతేశ్వర కంకాలమ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి గుట్ట దిగిన వెంటనే వర్షాలు పడేవి. అప్పటినుండి ఆలయ నిర్మాణాన్ని చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం ఘనంగా జాతరను నిర్వహిస్తున్నారు. ఈ జాతరకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది భక్తులు వస్తున్నారు. గతంలో 150 మందితో ప్రారంభమైన జాతర ఈరోజుకు లక్షల మందితో జరుగుతున్నది. కంకాలమ్మ కేతేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం వలన తమ కోరికలు నెరవేరుతున్నాయని ప్రజలు భావిస్తున్నారు.









